మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 13 బుధవారం సంపుటి : 27 సంచిక : 273

# బాలినేని కి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన ఎమ్మెల్యే కేపీ



అగ్ని న్యూస్, మార్కాపురం: ఒంగోలు ఎమ్మెల్యే,మాజీ మంత్రి బాలినేని శ్రీనివా సరెడ్డి కి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు లో బాలినేనిని కలిసి గజమాల తో ఘనంగా సన్మానించారు. మంచి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:మండలం లోని విశ్వనాధపురం గ్రామానికి చెంది న కటికి రమణయ్య (54) అనే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని విశ్వనాధ పురం లో మంగళవారం చోటు చేసు కుంది. విశ్వనాధపురం గ్రామానికి చెందిన కటికి రమణయ్య తనకున్న 1.5 ఎకరాల భూమిలో పంటలు సాగు చేస్తున్నారు. రెండేళ్లుగా పంటలు సరిగా రాకపోవడంతో పెట్టుబడులు కూడా రాకపోగా రూ. 5 లక్షల మేర అప్పులు అయ్యాయి.

2లో

# బాలినేని కి

## జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన జంకె వెంకటరెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: మాజీ మంత్రి,ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుక లు ఒంగోలు లోని ఆయన స్వగృహంలో అట్టహాసంగా నిర్వ హించారు.జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని, బాలినేని శ్రీనివాసరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలువురు నాయకులు, కార్యకర్తలు బాలినేని కి శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ అరాచక ప్రభుత్వం పోయి

# ప్రజా ప్రభుత్వం రాబోతోంది

## - మాజీ శాసనసభ్యులు కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే మూడు నెలలపాటు కలిసికట్టుగా కృషి చేస్తే, వైసీపీ అరాచక పాలనను తరిమికొట్టొచ్చు అని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.పట్టణంలోని 9వ వార్డులో "బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను పంపిణీ

2లో

## సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

- మాజీ ఎమ్మెల్యే ఉడుముల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనువాసులరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తువ్వపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు సి యం కావాలంటే,జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమములో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు ఉడుముల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు నిరంతరంగా సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్న వినూత్న కార్యక్రమంతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. యంపిపి మురళీ మాట్లాడుతూ ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు,మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, వైస్ యంపిపి గొంగటి జెనిప్పా, సర్పంచ్ చెరుకూరి శిలువమ్మ, నోడల్ అధికారి రావూరి జనార్ధన్ , సిసికేర్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## రైతు ఆత్మహత్య

దీంతో మనస్తాపానికి గురై విశ్వనాథపురం సాగర్ కాలువ లాకుల వద్ద ఉన్న కొండపై పురుగు మందు తాగి మృతి చెందాడు. దీంతో అటుగా వెళ్లిన స్థానికులు గమనించి గ్రామస్థులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్థులు, కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ అరాచక ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వం రాబోతోంది

చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు వాలంటీర్లను ఉపయోగించుకొని పెన్షన్ లు, లోన్లు తదితర సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇప్పటికే మార్కాపురంలో వైసీపీ నాయకులు వందల ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేటు భూములను దోచుకున్నారని ఇక వైసీపీ నాయకుల అరాచకాలకు అంతే లేదని విమర్శించారు. రానున్న మూడు నెలల్లో వైసీపీ అరాచక ప్రభుత్వం పోయి వచ్చేది తెలుగుదేశం ప్రజా ప్రభుత్వమేనని భూములు కోల్పోయిన బాధితులకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వైసిపి నాయకులు దోచుకున్న భూములను రికవరీ చేసి తిరిగి బాధితులకు అందజేస్తామని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీను, మట్టం వెంకటేశ్వర్లు, పిన్నిక శివ, బుల్లెట్ నాగూర్, గులాబ్, ఇబ్రహీం, రాంబాబు ,జాన్ దేవిడ్, వలి,9వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు చద్ది ఏర్పాటు



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మండల చినారికట్ల అయ్యప్ప స్వామి దేవస్థానంలో వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చద్ది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, కేకేమిట్ల ఎంపీపీ మురళికృష్ణ ,వైసీపీ పార్టీ ముఖ్యనాయకులు ,అయ్యప్పదేవస్థానం కమిటీ పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలని అంగన్వాడీ కార్యకర్తల నిరసన ర్యాలీ




అగ్ని న్యూస్,మార్కాపురం: వేతనాలు పెంచాలని మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ,సిఐటియు ఆధ్వర్యంలో అర్బన్ ఐసిడిఎస్ ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్లారు.ఈ సందర్భంగా యూనియన్ లీడర్లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి అంగన్వాడి వర్కర్స్ వేతనాలు పెంచలేదని,తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి వర్కర్స్ కు వేతనాలు 16,400 ఇస్తున్నారన్నారని, రిటైర్డ్ అయిన అంగన్వాడి కార్యకర్తలకు రెండు లక్షల రూపాయలతో పాటు పీఎఫ్ ఈఎస్ఐ అమలు పరచాలని అంగన్వాడి వర్కర్స్ కి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వము చర్చల పేరిట కాలయాపన చేస్తోందని అంగన్వాడి కార్యకర్తలు నిర్విర్తిగా సమ్మెను కొనసాగిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తరపున షేక్ ఖాసిం, వేలూరు వెంకట్ రెడ్డి, దుప్పట్ల కాశయ్య, రేణుక, వెంకటరత్నం, సిఐటియు తరపున బాల నాగయ్య, రూబెన్,లక్ష్మీదేవి మొదలైనవారు పాల్గొన్నారు.

# రేషన్ వాహనాలపై

## మోదీ పోటో అతికించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దామోదర్ సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ పంపిణీ వాహనాలు పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో అతికించే కార్యక్రమంలో భాగంగా పెద్దారవీడు గ్రామంలోని రేషన్ వాహనాలపై మోదీ పోటో ను అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవి రెడ్డి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కల్లెం సుబ్బారెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి వాయిరి రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాత పోలీస్ స్టేషన్



## సి.ఐ కార్యాలయం గా మార్పు

అగ్ని న్యూస్,పొదిలి: పరిపాలనా సౌలభ్యం, అందరి సౌకర్యం దృష్ట్యా గతంలో పోలీస్ స్టేషన్ గా ఉన్న భవనాన్ని సి.ఐ కార్యాలయంగా మార్చేందుకు అధికారులు పనులు చేయిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సి.ఐ కార్యాలయం పురాతన భవనంలో ఉండగా, అది ఇరుకుగా ఉండటంతో అధికారులకు,ప్రజలకు ఇబ్బంది గా మారింది. దీంతో సి.ఐ రాఘవేంద్రరావు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి, బ్రిటిష్ కాలంలో కట్టిన పాత పోలీస్ స్టేషన్ ను మరమ్మత్తులు చేయించి సి.ఐ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారు . నూతన సంవత్సరం సందర్భంగా మార్పులు చేసిన కార్యాలయం నుంచి విధులు నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి.

# ప్రతీ చిన్నారికి సకాలంలో వ్యాక్సిన్ అందేలా చూడాలి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: ప్రతీ చిన్నారికి సకాలంలో వ్యాక్సిన్ అందేలా చూడాలని ఆశ కార్యకర్తల నోడల్ ఆఫీసర్ సిహెచ్ కనకదుర్గాంబ తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆషాడే కార్యక్రమంలో నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త వ్యాధి నిరోధక కార్యక్రమం ముందు రోజు ఎంతమంది పిల్లలు ఉన్నారు వారి డ్యూలిస్ట్ ను తయారుచేసి సకాలంలో పిల్లలకు వ్యాక్సిన్ అందేలా చూడాలని విహెచ్ న్ డి కార్యక్రమం మీద అవగాహన నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి హరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త తమ తమ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, డెంగు, మలేరియా జ్వరాలు ప్రబలకుండ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభాని, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధి శూన్యం

## - మాజీ ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు: వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధి శూన్యమని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బాబు. ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డు, 10వ వార్డులలో పర్యటించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీచేశారు.టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి రాగానే గిద్దలూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మీకు సమస్య వస్తే మీ ముందుంటా ఎల్లవేళలా స్థానికంగా ఉంటానని రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అశోక్ రెడ్డి జగన్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఫ్రెండ్లీ పోలీసింగ్ కు నిర్వచనం

# సి ఐ భీమా నాయక్

## - ఘనంగా వీడ్కోలు పలికిన జర్నలిస్టులు






అగ్ని న్యూస్, మార్కాపురం: జర్నలిస్టులతో పాటు అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్ కు నిర్వచనం గా సి ఐ  భీమా నాయక్ నిలిచారని జర్నలిస్టులు కొనియాడారు.మార్కాపురం పట్టణంలో రెండు సంవత్సరాలు విధులు నిర్వర్తించి, బదిలీ పై వెళ్తున్న సీఐ బీమా నాయక్ ను స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తొలుత సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ను శాలువాలతో సత్కరించారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ సీఐ గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు.కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు లు పాల్గొన్నారు.








# ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి కి ఘన సత్కారం

అగ్ని న్యూస్, మార్కాపురం: ఐసిడిఎస్ శాఖలో 33 సంవత్సరాల పాటు పనిచేసి, పీడీ గా ఉద్యోగ విరమణ పొందిన యార్లగడ్డ ధనలక్ష్మి కి ఘన సత్కారం జరిగింది. నెహ్రూ బజార్ లోని షిర్డీ సాయిబాబా ఆలయం లో గోపాలుని హరిహరరావు అధ్యక్షతన జరిగిన సత్కార కార్యక్రమం లో ఎన్జీవో సంఘం నాయకులు శ్రీనివాస్ శాస్త్రీ, ఆలయ కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరాజు రామకృష్ణ, విశ్రాంత సీడీపిఓ వెంకట లక్ష్మీ తదితరులు ప్రసంగించారు. చివరగా ధనలక్ష్మి ని ఘనంగా సన్మానించారు.


























ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


Cell:9052053003
RR MAN POWERS Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.
Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
KITS
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS

# అందరం కలిసి ఆడుదాం ఆంధ్రా ను విజయవంతం చేయాలి



అగ్నిన్యూస్, పెద్దారవీడు: అందరం కలిసి ఆడుదాం ఆంధ్రా ను విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజ్ కుమార్ కోరారు.మండలంలోని పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీ సెక్రటరీలు, పిఈటి, వాలంటీర్స్ తో ఎంఈఓ- 2 సుబ్రహ్మణ్యం తో కలిసి  ఎంపీడీవో రాజుకుమార్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరానికి మండలం నుంచి అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేయించాలని వారికి ఎంపీడీవో రాజుకుమార్ సూచించారు. మొదటగా ఎంఈఓ- 2 సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలో ఆడదాం ఆంధ్ర క్రీడోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఎంపీడీవో ఉత్సాహంగా పనిచేస్తున్నారని, ఆయన ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి క్రీడా స్ఫూర్తిని చాటుకుంటున్నారని మనం కూడా ఆయనతో సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో రాజుకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశమనితెలిపారు.  ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి నెల వరకు చేపట్టిన్న క్రీడోత్సవాన్ని మనందరం కలిసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు.  బాలకోటయ్య , సుగంధర్, పి ఈ టి.దామోదర్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం శ్రీధర్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది కాశిరెడ్డి,కరుణాకర్, పి ఈ టి,కస్టర్ రిసోర్స్ పర్సన్స్,వాలంటీర్ లు పాల్గొన్నారు.



# అరాచక పాలనను అంతమొందిద్దాం - కందుల



అగ్ని న్యూస్,పొదిలి:అరాచక ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వం తిరిగి రాబోతుందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో పొదిలి పట్టణం లో 7,8 వ వార్డ్ లలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించి భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు వాలంటీర్లను ఉపయోగించుకొని పెన్షన్ లు, లోన్లు తదితర సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, వైసీపీ నాయకుల అరాచకాలకు అంతే లేదని రానున్న మూడు నెలల్లో వైసీపీ అరాచక ప్రభుత్వం పోయి వచ్చేది తెలుగుదేశం ప్రజా ప్రభుత్వమేనని తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారికిన్యాయం చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు ఆయా వార్డ్ ల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)